Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక




Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 83 | Thursday 27.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 83 | గురువారం 27. 02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

రెండో రోజు ముగిసిన...


## వంశీ విచారణ



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :టీడీపీ కార్యాలయం పై దాడి కేసు, కార్యాలయ సిబ్బంది కిడ్నాప్‌కేసులో రిమాండ్‌లో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు వల్లభనేని వంశీ విచారణ రెండో రోజు ముగిసింది. బుధవారం ఉదయం విజయవాడ జైలు వద్ద కస్టడీలోకి తీసుకున్న పోలీసులు వంశీని వైద్య పరీక్షల నిమిత్తం జీజీహెచ్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాదాపు 5 గంటల పాటు విచారించారు. ఆయనతో పాటు మరో ఇద్దరు నిందితులను ముగ్గురు ఏసీపీలు వేర్వేరుగా విచారించారు. ఈ సందర్భంగా సత్యవర్దన్ కిడ్నాప్, బెదిరింపుల వెనుక ఎవరున్నారని సాంకేతిక సాక్ష్యాల ఆధారంగా ముగ్గురిని ప్రశ్నించినట్లు సమాచారం. విచారణ తరువాత మరోసారి పరీక్షల నిమిత్తం వంశీని జీజీహెచ్‌కు తీసుకెళ్లి వైద్య పరీక్షల అనంతరం

తమిళనాడులో వచ్చేది...


## ఎన్డీఏ ప్రభుత్వమే : అమిత్ షా



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడు లోని స్టాలిన్ సర్కారు పై నిప్పులు చెరిగారు. బుధవారం ఆ రాష్ట్రంలోని కోయంబత్తూరు, తిరువన్నమలై, రామనాథపురం జిల్లా కేంద్రాల్లో బీజేపీ కార్యాలయాలను ప్రారంభించిన అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా మాట్లాడారు. డీఎంకే అవినీతి పార్టీ అని, అవినీతిపరులంతా ఆ పార్టీలోనే ఉన్నారని విమర్శించారు. అవినీతి కేసుల్లో డీఎంకే నేతలు మాస్టర్ డిగ్రీలు చదివారని అమిత్ షా మండిపడ్డారు. వాళ్ల నాయకుల్లో ఒకరు క్యాష్ ఫర్ జాబ్స్ కేసులో, మరొకరు మనీ లాండరింగ్, అక్రమ ఇసుక తవ్వకం కేసులో, ఇంకొకరు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఉన్నారని చెప్పారు. అదేవిధంగా కేంద్ర మిగతా 2 లో

ప్రజలందరికీ మహాశివరాత్రి...

# శుభాకాంక్షలు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదిక గా పోస్టు పెట్టారు. నదీ స్నానాలు, ఉపవాసం, జాగరణ దీక్షలను అత్యంత నిష్ఠతో ఆచరిస్తున్న భక్తులకు ఆ శంకరుడు సకల శుభాలను, ఆనంద ఆరోగ్యాలను అనుగ్ర హిం చాలని కోరుకుంటున్నాను అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా, ఏపీ, తెలంగాణలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇప్పటికే మహాశివ రాత్రి కోసం ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ పర్వదినం సందర్భంగా భారీ ఎత్తున భక్తులు ఆలయాలకు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగ్గట్టుగా భారీగానే ఏర్పాట్లు చేశారు. ఇక భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు తరలివచ్చి శివుడిని దర్శించుకుంటున్నారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

కపిలేశ్వరాలయంలో వైభవంగా...

## మహాశివరాత్రి వేడుకలు



తిరుపతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : తిరుపతిలోని కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 6 గంటలకే సర్వదర్శనం ప్రారంభమైంది. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో కపిలేశ్వరస్వామివారిని, కామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు.

**వేడుకగా భోగితేరు ఊరేగింపు** : బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం భోగితేరు ఊరేగింపు వేడుకగా జరిగింది. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీసోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు.

**27న శివపార్వతుల కల్యాణం** :

శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన గురువారం మిగతా 2 లో

శ్రీకాళహస్తీశ్వర స్వామికి...

## పట్టువస్త్రాలు సమర్పణ

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి అనం

స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని వ్యాఖ్య

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని వెల్లడి



శ్రీకాళహస్తి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిగతా 2 లో

తాత రాజారెడ్డి పేరుతో...

## అత్యాధునిక హాస్పటల్

నేత్ర వైద్యశాలను ప్రారంభించిన జగన్ - 10 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం

- జగన్ చూసేందుకు భారీగా వచ్చిన జనం- - ఆనందంగా ప్రతి ఒక్కరిని పలకరించిన జగన్

- కాబోయే సీఎం అంటూ నినాదాల హోరు

పులివెందుల **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ తన నియోజకవర్గం పులివెందులలో రెండోరోజైన బుధవారం రూ. 10 కోట్లతో ఆధునికీకరణ చేసిన వైయస్ రాజారెడ్డి నేత్రాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ఆసుపత్రిని పులివెందుల ప్రజలకు అంకితం చేశారు. అనంతరం ఆయన ఆస్పత్రి అంతా తిరిగి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడే ఉన్న డాక్టర్లతో ఆయన కంటి పరీక్షలు కూడా చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో గత కొన్ని దశాబ్దాలుగా మిగతా 2 లో



సిరిసిల్ల చేనేత కార్మికులను...

## ప్రభుత్వం ఆదుకోవాలి

వేములవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణకు కొంగుబంగారంలాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ.250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ మిగతా 2 లో



రాష్ట్రంలో దంచికొడుతున్న...

## ఎండలు..

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. రాత్రి వేళలో చల్లటి గాలులు వీస్తున్నప్పటికీ.. ఉదయం 9 గంటల తర్వాత ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. మధ్యాహ్నం సమయంలో గాలిలో తేమ తగ్గడంతో ఉక్కపోత వాతావరణం నెలకొంటుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మిగతా 2 లో



### మహాశివరాత్రి సందర్భంగా ......

## శివాలయంలో ప్రత్యేక పూజలు



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 26: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి శివాలయం గుడి పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ బండి కొర్లకుంట రఘునాథరెడ్డి అడ్వకేట్ తిరుపతి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారికి గుడి పౌరోహితులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించినారు.

### సిద్దలయ్య కోన లో....

## ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### స్థానిక ఎంపీటీసీ చలపతి, సర్పంచి తిరుపాలు ఆధ్వర్యంలో



బుచ్చినాయుడు కండ్రిగ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 26: బుచ్చినాయుడు కండ్రిగ మండలం లోని సిద్దలయ్య కోన ఉబ్బల మడుగు లో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి ఉత్స వాల సందర్భంగా స్వామివారి దర్శనం కోసం భక్తులు ఆలయానికి తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ, చలపతి సర్పంచ్ తిరుపాలు భక్తులకు ప్రసాదలు పంపిణీ చేశారు. పరమశివునికి పవిత్ర మహా శివరాత్రి పర్వదినాన నిర్వహించే మొదటి కాల అభిషేకంలో స్వామివారికి లడ్డూలను నైవేద్య ప్రసాదంగా వుంచి పూజలు నిర్వ హించిన అనంతరం భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు,శివ భక్తులు కల్కి ట్రస్ట్ లోకేష్ దాసజి,మునీంద్ర,సాయి తలారి కస్తూరయ్య బొగ్గుల రమణయ్య తమిళ నాడు నుంచి విచ్చేసిన భక్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శివరాత్రి పూజలు

### చెన్నారెడ్డిపల్లి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 26: పలమనేరు నియోజకవర్గంలో శివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని శివాలయా లన్నీ భక్తులతో కిక్కిరిశాయి. ఈ సందర్భం గా ప్రత్యేక పూజలు జరగగా శివన్నామస్మ రణతో ఆలయాలు మార్మోగాయి. అదేవి ధంగా ఆలయాల వద్ద పలువురు దాతలు విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం మరియు తీర్థప్రసాదాలను పంపిణిచేశారు. పెద్దపంజాణి మండలం రాయలపేట పంచా యతీ చెన్నారెడ్డి పల్లి గ్రామంలోని శివాల యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సతీసమేతంగా పూజలు నిర్వహిం చి స్వామివారిని వేడుకున్నారు. అనంత రం నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతు లను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### కొండ మల్లేశ్వర స్వామి సేవలో .....


## మాజీ ఎమ్మెల్యే దంపతులు



పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 26: అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలో వెలసిన కొండ మల్లేశ్వర స్వామి వారిని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సతి సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజ కార్యక్ర మాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లా డుతూ పీలేరు నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు శివరాత్రి శుభా కాంక్షలు తెలియజేశారు.

### శాంతిపురం మండలంలో .......

## ఘనంగా శివరాత్రి పండుగ వేడుకలు



శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 26 : శాంతిపురం మండలంలోని శివాలయాల్లో శివనామ స్మరణంతో మార్మోగింది. పండు గను పురస్కరించుకుని బుధవారం ఆల యాల్లో ఈశ్వరునికి, విశేష పూజలు, రుద్రా భిషేకాలు, పెద్ద ఎత్తున ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. రాళ్ళబూదు గురు లోని శివాలయంలో,తుమ్మిసి శివాల యంలో విశిష్ట పూజలు జరిపి భక్తులు రాత్రి జాగరణ తో స్వామి వారికి పూజలు తో కొలిచారు.

# శ్రీసిటీలో జాతీయ భద్రతా వారోత్సవాలు

### ప్రారంభం- వారం పాటు భద్రత అవగాహనా కార్యక్రమాలు, పోటీలు




శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 26: 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు బుధవారం శ్రీసిటీలో ప్రారంభమైంది. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ జెండా ఊపి లాంఛనంగా దీనిని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీసిటీ సిబ్బంది స్థానికులకు ఈ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించి, వారిచే భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో.. యాక్సిడెంట్లు, ఇతర ప్రమాదాలు నివారిం చడానికి భద్రతా అంశాలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు అవగాహన పెంచడమే ఈ భద్రతా వారో త్సవాల లక్ష్యం అన్నారు. పని ప్రదేశాలలో అధికశాతం ప్రమాదాలు అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్ల సంభవిస్తాయన్న ఆయన, దీనిని నివారించేందుకు శ్రీసిటీ, పరిశ్రమలు కలసి తరచూ తమ ఉద్యోగులు, కార్మికులకు భద్రత పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (ప్రాజెక్ట్స్) ఎన్.శేఖర్, సెక్యూరిటీ %డ% విజిలెన్స్ హెడ్ వై.రమేష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రమాదాల నివా రణకు కోసం చేపట్టాల్సిన ముందస్తు భద్రతాచర్యల ఆవశ్యకతను వివరించారు. భద్రతా వారోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు వివిధ అవగాహనా కార్య క్రమాలతో పాటు శ్రీసిటీ ఉద్యోగులు, ఈ ప్రాంతంలోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీసిటీ మేనేజర్ (సేఫ్టీ) నరేంద్రబాబు తెలిపారు. మార్చి 4 న ముగింపు ఉత్సవం జరుగుతుందన్నారు.

# శ్రీసిటీలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు

### హర హర మహాదేవ్' నినాదాలతో మారుమోగిన రుద్రాక్ష వృక్ష పూజ



శ్రీసిటీ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 26: శ్రీసిటీలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహా శివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల తో ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకలో భారీగా భక్తులు హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో శివుని దివ్యరూపంగా భావించే 'రుద్రాక్ష వృక్షం' వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రధానఆకర్షణగా నిలిచాయి. అభిషేకం, అర్చన, వేదమంత్ర పారాయణ పూజలతో పాటు,భక్తుల'హర హర మహా దేవ్' నామ స్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం 7 గంటల నుంచి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజల అనంతరం ట్రిపుల్ ఐటి క్రియా యూనివర్సిటీ విద్యార్థులు సామూహిక భజనలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ధ్యాన కార్యక్ర మంలో పాల్గొని అనిర్వచనీయ అను భూతిని ఆస్వాదించారు. మహా శివరాత్రి భక్తికి, ఆంతర్ముఖతకు ప్రతీక అంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఆలయంలోని రుద్రాక్ష వృక్షాన్ని మహాదేవుని పవిత్ర సన్నిధిని సూచించే పెన్నిధిగా అభివర్ణిం చారు. వేడుకల్లో భక్తులు, ముఖ్యంగా యువత ఉత్సాహంగా పాల్గొనడం మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను బలపరచడ మే కాకుండా సమాజానికి భక్తి భావాన్ని చాటి చెబుతోందని ఆయన పేర్కొన్నారు. పి.ఎస్.బి.శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగగా, శ్రీసిటీ సోషియల్ ఇన్‌ఫ్రా విభాగానికి చెందిన అవినాష్ వేడుకల నిర్వహణను పర్యవేక్షించారు. భక్తులందరికీ నిర్వాహకులు అన్నప్రసాదా లు అందచేశారు.

# ఉత్తరాది ని వరించిన జాతీయ అవార్డు




పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 26: నిజాయితీ కి మారు పేరు, తన కుటుంబ సభ్యులు తప్పు చేసిన ధర్యంగా వార్తలు కథనాలు రాసిన జర్నలిస్ట్ ఉత్తరాది హరి ప్రసాద్ కు జాతీయ స్థాయి లో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు వరించింది. %వీ జ వీ (వీవsఱు జశీతీఅవతీ మీఱుఱస్త్రవఎవత్%) అనే జాతీయ సంస్థ తమ బృందం ద్వారా జర్న లిస్ట్ ల పై వచ్చిన కథనాలు, వారు రాసే వార్తలు,వారి స్టింగ్ ఆపరేషన్ వంటి వాటి పై నిఘా ఉంచి నిజానిజాలు పరిశీలించి ఈ అవార్డులకు ఎంపిక చేస్తారు. ఈ అవార్డును ఏప్రిల్ 14న న్యూఢిల్లీ లో జరిగే అంబేద్కర్ జన్మదిన వేడుకలలో ఈ అవార్డును అందు కోనున్నట్లు సంస్థ నుండి ఆహ్వానం వచ్చిం దని అయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తరాది హరి ప్రసాద్ మాట్లాడుతూ ఈ మధ్య నాపైన కొందరు కావాలనే బురద చల్లడం కోసం ఎన్నో అభియోగాలు మో పడం జరిగిందని, నేను ఎంత చెప్పిన ఎవరు వినలేదని, నేను నిజాయితీ గా వార్తలు రాసానని అయన అన్నారు. అంతే కాకుండా సాటి జర్నలిస్టులే నా పైన మా మానేజ్మెంట్ వరకు తీసుకొని వెళ్లారని, వాళ్ళుకూడా అదే నిజమని నమ్మారని అయన బాధపడ్డారు. ప్రస్తుతం నాకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషం గా ఉందని నా పైన బురద చెల్లిన వాళ్ళకు ఇది గుణ పాఠం అని అయన అన్నారు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ అక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు మాట్లా డుతూ ఉత్తరాది హరిప్రసాద్ కు ఈఅవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని,ఎందు కంటే ఈ మధ్య అతను మీడియా పరంగా చాలా సమస్యలు ఎదుర్కోవడం జరిగింది. ఐనా అతని పోరాట పటిమను జాతీయ స్థాయిలో గుర్తించడం అతని నిజాయితీ కి నిదర్శనం అని సెంటర్ ఫర యాక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ అన్నారు.

### ఉబ్బలమడుగు లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన......

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్ సి)సభ్యులు




బుచ్చినాయుడు కండ్రిగ చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 26: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం లో బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పర్యటక కేంద్రమైన ఉబ్బలమడుగు లో ( అవంతి కోన) వెలసి ఉన్న సిద్దేశ్వర స్వామి ని దర్శించుకోవడం కోసం వేలాది మంది భక్తులుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్ సి) ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించింది క్యాంపులో పాల్గొన్న సభ్యులుసౌత్ ఇండియా ఆర్గనైటర్ డాక్టర్ బి.జె.కిషోర్ కుమార్ డాక్టర్ సురేష్ కుమార్ సత్యవేడు కాంసెన్సీ చైర్మన్ సుధీర్ బాబు సత్యవేడు కాంసెన్సీ ఆర్గనైజర్ డాక్టర్ భాను ప్రసాద్ సత్యవేడు కాన్సెన్సీ నెంబర్ క్యాంపుకు సహకరించిన ఫారెస్ట్ సిబ్బందికి,పోలీస్ సిబ్బందికి,ఏ ఎన్ ఎం,ఆశా వర్కర్లు, వాలంటీర్స్ కి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# కన్నుల పండుగగా మహాశివరాత్రి ఉత్సవాలు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 26: పులిచెర్ల మండలం దేవళంపేట లో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి మహాశివరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో స్వామివారి కల్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణ లతో మంగళ వాయిద్యాల నడుమ భక్తజన సందోహం మధ్య కన్నుల పండుగ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమార ఆచార్యులు, ఫణి ప్రకాష్ శర్మ, వాసుదేవా శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాలను రంగులతో తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలతో దివ్యమానంగా వెలు గందేల అలంకరించారు. తాటాకుల చలువ పందాలను ఏర్పాటు చేశారు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లను చేశారు. దేవళంపేట గ్రామంలోని గ్రామస్తులు ఆలయ ప్రాంగణంలో భక్తులకు మహా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు

### శివరాత్రి సందర్భంగా శివాలయంలో.......

## ప్రత్యేక పర్వతాలంకారం ప్రత్యేక పూజలు



వెదురుకుప్పం, చిత్తూరు, ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 26: నమో నమః బుధవారం రోజు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం మాంబేడు పంచాయతీగా డీఎన్ కండ్రిగ లో వెలసి ఉన్నటువంటి శ్రీ శ్రీ జ్ఞాన ప్రసూనాంభ సమేత శ్రీ కొండమల్లేశ్వర స్వామి వారి యొక్క దివ్య క్షేత్రమునందు మహాశివరాత్రి సందర్భంగా హిమాలయ పర్వతముల అలంకరణలో ఉన్నటువంటి స్వామివారిని ప్రముఖ జ్యోతిష్యులు దైవాజ్ఞ రత్న డాక్టర్ చక్రధర్ సిద్ధాంతి రాష్ట్ర నంది అవార్డు గ్రహీత నేడు దర్శించుకుని స్వామివారి సేవలో పాల్గొన్నారు.

### ఘనంగా ఎస్ఆర్ పురం మండలంలో.....

## మహాశివరాత్రి ఉత్సవం

### ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం నిర్వహించిన వెంకటేష్ కుమారి దంపతులు



ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి26: ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ పరిధిలో ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు సుమారు 2000 మంది భక్తులు పైగా స్వామివారిని దర్శించుకున్నారు సుమారు 2000 మంది భక్తులకు ఎస్ఆర్ పురం కుమారి హోటల్ దంపతులు వెంకటేష్ కుమారి భక్తులకు ఉచితంగా అన్నదానం ప్రసాదం అందజేశారు.. అని ఆలయ నిర్వాహకులు మోహన్ నాయుడు తెలిపారు రాత్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో వీధి నాటకం నిర్వహించారు.

### సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనను.....

## విజయవంతం చేయండి

### : ఎమ్మెల్యే డాక్టర్ థామస్




ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 26: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంగాధర నెల్లూరు పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు బుధవారం గంగా ధర్ నెల్లూరుమండలంలో రామానాయుడు పల్లి వద్ద ఎలిప్యాడ్ స్థలాన్ని అలాగే పింఛన్ల పంపిణీ చేసే లబ్ధిదారులను చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ..సీఎం చంద్రబాబు చేతుల మీదుగా.. నిరుద్యోగులకు 10 ఆటో వాహ నాలు,వికలాంగులకు 10 సైకిల్లు,నిరుపేద ఉన్నత విద్య చదువుతున్న 10 మంది విద్యార్థులకు ల్యాప్ టాప్ లు ఎస్టీ కాలనీ లో అగ్నికి ఆహుతి అయిన ఇద్దరు బాధి తులకు రూ.1.30 లక్షల రూపాయల చెక్కు పంపిణీ,ఎస్సీ కాలనీలో నిరుపేద లబ్ధిదా రులకు ఇంటి పట్టాలతో పాటు..జీడి నెల్లూరు నియోజకవర్గంలోని 6 మండలా లకు సంబంధించి సంక్షేమంతో పాటు అభి వృద్ధి చేయాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. ఈ ముఖ్యమంత్రి పర్యటనకు పోలీసు యంత్రాంగం మీడియా సహకారం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎస్పి సాయి నాథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు మండల అధ్యక్షుడు స్వామి దాసు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, సగి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేంద్రన్ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మల్లప్ప స్వామికి పూజ చేసిన.....

## ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 26: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ద్రావిడ కొండగ వెలసిన శ్రీమల్లప్ప కొండ పై వెలసిన శ్రీమల్లప్ప స్వామికి పూజ చేసి ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కుటుంబ సభ్యుల పేర్ల మీద అర్చన కార్యక్రమాలు నిర్వహించి శివరాత్రి పర్వదినాన మహా దేవదేవుని ఆశీర్వచ నాలు కుప్పం నియోజకవర్గ ప్రజల పైన ఉండాలని. దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్న ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పి ఎస్ మునిరత్నం,టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్,ఎక్స్ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, గుడిపల్లి పార్టీ అధ్యక్షులు బాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.



### 15 వేల మంది ఉద్యోగుల...
## సర్దుబాటు షురూ...

నెల్లూరు, : ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయాల్లో అదనపు సిబ్బంది లెక్క తేలింది. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల్లో 15,498 మంది సిబ్బంది అదనంగా ఉన్నట్లు గుర్తించారు. సచివాలయాల్లో జనాభా ప్రాతిపదికన ఎంత మంది పనిచేయాలో ఇప్పటికే ఖరారు చేవారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల్లో అదనంగా ఉన్న సిబ్బందిని గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో 12,126 మంది అదనంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయాల్లో 3,372 మంది ఉన్నారు.సచివాలయ సిబ్బందిని వారి ఆసక్తి మేరకు విధులు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది. మిగిలిన సచివాలయ ఉద్యోగులను డిప్యూటేషన్‌పై ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేస్తారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తోంది. మరోవైపు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయడంపై ఉద్యోగులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయడంతో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమన్వయం చేసి వాటిని పరిష్కరించేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తారు.ప్రస్తుతం గ్రామ సచివాలయాల్లో అదనంగా పనిచేస్తున్న ఉద్యోగుల్లో డిజిటల్ అసిస్టెంట్లు 173, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు 414, గ్రామ మహిళా పోలీసులు 2107మంది, వీఆర్వోలు 2899, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు గ్రేడ్ 3- 4,722, అగ్రికల్చర్ హార్టి కల్చర్, సెరి కల్చర్ అసిస్టెంట్లు 1154, ఎనర్జీ అసిస్టెంట్లు 405, వెటర్నరీ, ఫిషరీస్ అసిస్టెంట్లు 252 మంది ఉన్నారు.పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వార్డు సచివాలయాల్లో వార్డు వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్యదర్శులు 37, మహిళా పోలీసులు 913, వార్డు రెవిన్యూ కార్యదర్శులు 1006, వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు 1336, వార్డు, ఎనర్జీ కార్యదర్శులు 80 మంది ఉన్నారు. వీరిలో ఇప్పటికే కొందరిని పట్టణ ప్రణాళిక శాఖకు తరలించారు.గ్రామ, వార్డు సచివాలయాలను మూడు క్యాటగిరీలుగా విభజించారు. 2500లోపు జనాభా ఉన్న సచివాలయాలను ఏ క్యాటగిరీలో, 2501 నుంచి 3500 లోపు జనాభాను బీ క్యాటగిరీగా, 3501పైగా జనాభా ఉన్న వాటిని సీ క్యాటగిరీలో చేర్చారు. 2500లోపు జనాభా ఉంటే ఆరుగురు ఉద్యోగుల పనిచేయాల్సి ఉంటుంది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 3015 గ్రామ సచివాయాలు, 547 వార్డు సచివాలయాలు ఉన్నాయి. మొత్తం 3562 సచివాలయాల్లో 2500లోపు జనాభా ఉంది.2501 నుంచి 3500 జనాభా ఉన్న సచివా?లయాలకు ఏడుగురు సిబ్బందిని కేటాయిస్తారు. ఈ విభాగంలో 3,884 గ్రామ సచివాలయాలు, 1504 వార్డు సచివాలయాలతో కలిపి మొత్తం 5,388 ఉన్నాయి.3501కు పైగా జనాభా ఉన్న సచివాలయాల్లో8మంది సిబ్బందిని నియమిస్తారు. ఈ విభాగంలో 4,263 గ్రామ సచివాలయాలు, 1791 వార్డు సచివాలయాలు ఉన్నాయి. సీ క్యాటగిరీలో మొత్తం 6054 సచివాలయాలు ఉన్నాయి.ఏపీలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3841 వార్డు సచివాలయాలు ఉన్నాయి. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 15,004 సచివాలయాలను వైసీపీ హయంలో ఏర్పాటు చేశారు.

### మూడు, రెండు పద్ధతిలో...
## ఎమ్మెల్సీ సీట్లు

కడప, : ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అప్పుడే సందడి మొదలైంది. ఎమ్మెల్సీ సీటు కోసం ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కేవలం ఐదు సీట్లు కావడంతో కూటమి పార్టీల మధ్య బలమైన పోటీ నెలకొంది. ఇందులో జనసేనకు ఒకటి ఖాయమైంది. కాకపోతే బీజేపీ కూడా మాకు ఇవ్వాలని పట్టుబడినట్టు వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే టీడీపీకి కేవలం మూడు మాత్రమే మిగలనున్నాయి.ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 3న ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఎమ్మెల్యే కోటాలో జరుగుతుండడంతో అవన్నీ ఏకగ్రీవంగా ఎన్నిక జరగనుంది. ముఖ్యంగా కూటమి పార్టీల నుంచి అభ్యర్థులంతా ఎన్నిక కానున్నారు. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు కూటమి నేతల మధ్య పోటీ నెలకొంది.పదవీకాలం ముగిసిన వారిలో జంగా కృష్ణమూర్తి , దువ్వారపు రామారావు, యనమల, అశోక్‌బాబు, తిరుమలనాయుడులకు మార్చి 29న ముగియనుంది. ఇందులో జంగా కృష్ణమూర్తి మినహా అంతా టీడీపీకి చెందినవారు. ఎన్నికలకు ముందు జంగా కృష్ణమూర్తి టీడీపీలో చేరారు. ఎమ్మెల్సీ స్థానాలకు టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి బలమైన పోటీ ఉంది.జనసేన నుంచి నాగబాబు సీటు ఖాయం. ఆ తర్వాత ఆయన్ని కేబినెట్‌లోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదివరకే చెప్పారు. ఇకపోతే బీజేపీ వంతైంది. మిత్ర ధర్మ ప్రకారం ఒక సీటు కేటాయిస్తారని ఆ పార్టీ నేతలు అంచనాలు పెట్టుకున్నారు. ఒక్కసీటు కోసం గోదావరి జిల్లాల నుంచి సోము వీర్రాజు, ఉత్తరాంధ్ర నుంచి మాధవ్, రాయలసీమ నుంచి ఒకరు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. ఆ సీటును బీజేపీకి కేటాయిస్తే టీడీపీకి నాలుగు ఎమ్మెల్సీ సీట్లు దక్కే అవకాశముంది.ఇక టీడీపీ విషయానికి వద్దాం. ఒకవేళ బీజేపీకి గనుక ఒక్కసీటు కేటాయిస్తే టీడీపీకి మూడు మాత్రమే మిగలనున్నాయి. పిఠాపురం నుంచి వర్మ, బెడవాడ నుంచి వంగవీటి రాధ, దేవినేని ఉమామహేశ్వరరావు రేసులో ఉన్నారు. బీసీ కోటాలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, మైనారిటీ కోటాలో విశాఖకు చెందిన ఎండీ నజీర్ పోటీపడుతున్నారు.వసంత కృష్ణ ప్రసాద్ కోసం మైలవరం సీటును దేవినేని త్యాగం చేశారు. దీంతో ఆయనకు సీటు ఇస్తారన్నది కొందరు నేతల మాట. ఇక వంగవీటి రాధ ఎప్పటినుంచో పార్టీలో కొనసాగుతున్నారు. ఈసారి రేసులో ఆయన ఉన్నట్లు బలంగా సంకేతాలు వస్తున్నాయి. గతంలో చాలా సార్లు ఎమ్మెల్సీ రేసులో ఆయన పేరు వినిపించింది.దీనికితోడు పదవీకాలం ముగియనున్న నేతల్లో జంగా కృష్ణమూర్తి , దువ్వారపు రామారావు, యనమల సైతం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎలా ముందుకు వెళ్లాలని అనేదానిపై కొందరు నేతలతో అధినేత మంతనాలు జరిపినట్టు సమాచారం. వీరిలో కొందరికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చి పార్టీకి నమ్మినబంటుగా ఉన్నవారికి ఎమ్మెల్సీ సీట్లు ఇస్తారని అంటున్నారు. ఏదిఏమైనా బడ్జెట్ సమావేశాలు పూర్తి అయ్యేసరికి సీట్లపై ఓ కొలిక్కి రావచ్చని అంటున్నారు.

### ఏకాంబరనాథ స్వామి ఆలయంలో...
## శివరాత్రి వేడుకలు

కూకట్ పల్లి : కేపిహెచ్ బి కాలనీ, రోడ్ నెంబర్ 3 లోగల శ్రీచక్ర అధిష్టాన కామాక్షి సమేత ఏకాంబరనాథ స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తుల సందడి మధ్య, ఆలయం ఆనందోత్సాహంగా మారింది. అర్చకులు తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నారు. భక్తులు క్యూలైన్లో భక్తిశ్రద్ధలతో బార్లు తీరారు. వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆలయ చైర్మన్ పివి శ్రీ రమణ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# జీవీరెడ్డి బాటలో మరింత మంది...?



విజయవాడ, : టీడీపీ అధిష్టానంపై కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారా? ధిక్కార స్వరం వినిపించే సమయం కోసం ఎదురు చూపుల్లో ఉన్నారా? ఆ ప్రభావమే జీవీ రెడ్డి రాజీనామాతో బహిర్గతమైందా? వైసీపీ దారిలో టీడీపీ వెళుందని కార్యకర్తల కామెంట్స్ వెనుక అసలు కారణం ఏమిటి? పాలన తప్ప కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్న విమర్శలలో వాస్తవమెంతఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. టీడీపీ అధికారంలో లేని సమయంలో వైసీపీ తన విమర్శలతో ముచ్చెమటలు పట్టించిన వారిలో జీవీ రెడ్డి ఒకరు. జీవీరెడ్డి లైన్ దాటకుండా విమర్శలు గుప్పిస్తారని, అదే ఆయనకు పార్టీలో సుస్థిర స్థానం కల్పించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకే సీఎం చంద్రబాబు కూడా జీవీరెడ్డికి ప్రాధాన్యత కల్పిస్తూ, ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా నియమింపజేశారు. అలా భాధ్యతలు స్వీకరించారో లేదో ఛైర్మన్ స్థాయిలో ఆయన పూర్తి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో ఎండీగా ఉన్న దినేష్ ఐఏఎస్ కు జీవీ రెడ్డికి విభేధాలు వచ్చాయని టాక్. అందుకే నిరంతరం ఏపీ ఫైబర్ నెట్ వార్తల్లో నిలుస్తూ వచ్చింది.ఆ విభేధాల కారణంగానే జీవీ రెడ్డి రాజీనామా చేశారన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ ఇక్కడ అందరికీ వస్తున్న ఏకైక డౌట్ ఒక్కటేనట. ఏపీ ఫైబర్ నెట్ లో వివాదం ఉంటే, చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి. కానీ ఏకంగా టీడీపీ సభ్యత్వానికి కూడా జీవీ రాజీనామా చేయడమే సంచలనంగా మారింది. ఇదే టీడీపీకి పెద్ద మైనస్ అయిందని విశ్లేషకుల అభిప్రాయం. జీవీ రాజీనామా చేసిన వెంటనే వైసీపీ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుందని అందరూ భావించారు. కానీ ఇక్కడ అంతా వ్యతిరేకంగా సాగింది. టీడీపీకి కరడుగట్టిన సైనికులు సోషల్ మీడియాలో మంచి పని చేశారు జీవీ రెడ్డి అన్నా అంటూ మారుమ్రోగించారు. అంతేకాదు టీడీపీకి వైసీపీ గతేనంటూ సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కామెంట్స్ వెనుక పెద్ద కారణమే ఉందట.రెడ్డి లాంటి నిజాయితీ పరుడైన నాయకుడికి పార్టీ అండగా ఉండలేదన్నది కార్యకర్తల మనోగతం. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు తీరున జీవీ రాజీనామాతో అధిష్టానం అలర్ట్ అయినా అప్పటికే జరిగే నష్టం జరిగిందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఎండీ దినేష్ ను బదిలీ చేసినప్పటికీ, ఇదే పని ముందే చేసి ఉంటే జీవీ రాజీనామా ఉండదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక టీడీపీ అధిష్టానం కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, వైసీపీ దారిలో నడుస్తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు బాహాటంగానే విమర్శిస్తున్నారుపార్టీ క్యాడర్ పట్టించుకోకనే వైసీపీకి 11 సీట్లు దక్కాయన్న విషయాన్ని జగన్ ఆలస్యంగా గుర్తించారని, అధికారంలో ఉన్న టీడీపీ మాత్రం నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని లేకుంటే పెను ప్రమాదమే పొంచి ఉందన్న టాక్ నడుస్తోంది. పాలన ఒక్కటే కాదు, పార్టీని కాపాడుకోవాలని టీడీపీ అధిష్టానానికి క్యాడర్ సూచిస్తోంది. జీవీ రాజీనామా పెద్ద మైనస్ గా పేర్కొంటున్న తెలుగు తమ్ముళ్లు, ఇప్పటికైనా అధిష్టానంపై సోషల్ మీడియా వేదికగా ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. మరి క్యాడర్ ను నచ్చజెప్పుకొనే ప్రయత్నాలు టీడీపీ అధిష్టానం చేస్తుందా? లేక సైలెంట్ గా జరిగే పరిణామాలను చూస్తూ ఉంటుందా అన్నది ముమ్ముందు తెలియాల్సి ఉంది.


## మహాశివరాత్రి సందర్భంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దర్శించుకున్న మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు






కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 26: పులిచెర్ల మండలం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహాశివ రాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిపారు. ఆలయంలో ఉదయం రుద్రా భిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంక రించి అర్చనలు పూజలు జరిపారు. ఆల యాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు..వైసీపీ నాయ కులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూర్ణకుంభముతో స్వాగతం పలికి పూజలు జరిపారు. రెడ్డి వారి పల్లి పంచా యతీ చిచ్చిలి వారి పల్లి శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరి పారు. ఆలయాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు పెద్ది రెడ్డి సుధీర్ రెడ్డి దంపతులు సందర్శించి పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు.

# కుంకీ ఏనుగులు ఎప్పుడొస్తాయి...



తిరుపతి, : ఏపీలో ఏనుగుల దాడుల్ని నివారించేందుకు కర్ణాటక నుంచి శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల్ని తెచ్చేందుకు ఆ రాష్ట్రంతో ఒప్పందం చేసుకుని ఐదు నెలలు దాటింది. గత ఏడాది ఆగస్టు 8న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా బెంగుళూరు వెళ్లి కుంకీ ఏనుగుల కోసం సీఎం సిద్ధరామయ్యను అభ్యర్ధించారు.ఆ తర్వాత కర్ణాటక అటవీ శాఖతో గత ఏడాది సెప్టెంబర్ 27న కుంకీ ఏనుగుల కోసం విజయవాడలో ఒప్పందం చేసుకున్నారు. కర్ణాటకలో శిక్షణ పొందిన ఏనుగులతో ఏపీకి చెందిన అటవీ సిబ్బంది శిక్షణ కూడా ఇప్పిస్తున్నట్టు ప్రచారం జరిగింది. ఐదు నెలలు గడిచినా కుంకీ ఏనుగుల జాడ మాత్రం లేదు.కర్ణాటక నుంచి 8 కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ పంపేందుకు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య సెప్టెంబర్ 27న విజయవాడలో అవగాహన ఒప్పందం జరిగింది. దీంతో కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చేస్తాయని అటవీ శాఖ చెప్పింది. దీంతో చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రలతో తరచూ ఏనుగుల దాడులకు ముగింపు లభిస్తుందని భావించారు.కుంకీ ఏనుగుల కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా చొరవ తీసుకోవడంతో వీలైనంత త్వరగా ఏనుగులు ఏపీకీ వచ్చేస్తాయని భావించారు. అయితే అటవీ శాఖ నియమనిబంధనలు ఏనుగుల తరలింపుకు అడ్డంకిగా మారాయి. వన్య ప్రాణుల తరలింపు, వాటి సంరక్షణ విషయంలో ఉన్న నిబంధనలతో ఏపీకి కుంకీ ఏనుగుల తరలింపు ఆలస్యమైనట్టు తెలుస్తోందిఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, కడప జిల్లాలకు పొరుగు రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నాయి. చిత్తూరు జిల్లాకు తమిళనాడు, కర్ణాటక అటవీ ప్రాంతాల నుంచి వచ్చే ఏనుగులు తరచూ దాడులు చేస్తున్నాయి. ఇటు ఉత్తరాంధ్రలో ఒడిశా అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఏనుగులు తరచూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి.అటవీ ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న గ్రామాల్లోని పంట పొలాలు, ఊళ్లపై ఏనుగుల మందలు తరచుగా దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ప్రాణ నష్టం జరుగుతోంది. గ్రామస్తులు కొన్ని సార్లు ఏనుగులు అదలించి, శబ్దాలు చేసి తరిమి కొడుతున్నా తరచూ గాయపడటమో, ప్రాణ నష్టమో తప్పడం లేదు.ఏనుగులు గుంపు, గుంపులుగా దాడులు చేస్తే భారీ నష్టం వాటిల్లుతోంది. ఏనుగులు మందలుగా పంటల్ని సర్వనాశనం చేస్తున్నాయి. కనిపించిన మనుషుల్ని తొక్కి చంపేస్తున్నాయి. ఏపీలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లో ఈ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తూ ఉన్నాయి.సాధారణంగా వీటిని ఎదుర్కోవడం, వాటిని అడవుల్లోకి తిప్పి పంపడం కష్టం. అదే శిక్షణ పొంన కుంకీలతో వాటిని కట్టడి చేయడం సులువుగా ఉంటుంది. వాటిలో సుశిక్షుతులైన మావటిలు జనావాసాల్లోకి వచ్చిన ఏనుగుల్ని వెనక్కి తరుముతారు.అడవుల్లో ఒంటరిగా తిరిగి మగ ఏనుగుల్ని బంధించి కుంకీ ఏనుగులుగా లొంగదీసుకుంటారు. ఏనుగుల మందల్ని అడవుల్లోకి తరమడంలో ఇవి సమర్ధంగా వ్యవహరిస్తాయి. ఒక్కోసారి వాటితో తలపడతాయి. బలంగా, వయసులో ఉన్న ఏనుగుల్ని పోరాటాల కోసం తయారు చేస్తారు.ఆంధ్రప్రదేశ్‌లో శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల కొరత ఉంది. ప్రస్తుతం ఏపీలో జయంత్, వినాయక్ అనే రెండు కుంకీలు ఉన్నాయి. అయితే అవి వయసు పైబడ్డాయి. చిత్తూరు జిల్లా కౌండిన్య అడవుల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ననియాల సంరక్షణ కేంద్రంలో ఈ రెండు ఉన్నాయి. ప్రస్తుతం ఎక్కడకు పడితే అక్కడకు తరలించేందుకు అనువుగా లేవు.తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఏనుగులు దాడి జరిగినా వీటినే తీసుకు వెళ్లేవారు. వృద్ధాప్యంలో ఉన్న ఏనుగులతో మందలపై యుద్ధాలకు వెళ్లడం సాధ్యం కాకపోవడంతో కర్ణాటకతో ఒప్పందం చేసుకున్నారు.కర్ణాటకతో చేసుకున్న ఒప్పందం మేరకు ఏపీకి 8 కుంకీ ఏనుగులు రావాల్సి ఉంది. అయితే సాంకేతిక కారణాలతో వీటి రాక ఆలస్యమైనట్టు అటవీ శాఖ చెబుతోంది. ప్రస్తుతం కర్ణాటక అటవీ శాఖ మంత్రి వద్ద కుంకీల బదలాయింపు ఫైల్ పెండింగ్‌లో ఉంది. అక్కడ నుంచి కర్ణాటక సీఎం అమోదం లభించాల్సి ఉంటుంది. తొలి విడతలో మార్చిలోగా నాలుగు కుంకీ ఏనుగులు ఏపీకి వస్తాయని చెబుతున్నారు.మరోవైపు కర్ణాటక నుంచి వచ్చే ఏనుగుల కోసం మావటిలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. కొత్త ఏనుగులను అదుపులో ఉంచేందుకు మావటిలను సిద్ధం చేస్తున్నారు. కుంకీల అవసరం, వాటి దాడుల నేపథ్యంలో ఏపీలోనే శాశ్వతంగా కుంకీల తయారీ చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా అటవీ శాఖ సన్నద్ధం అవుతోంది.

## తునిలో వైసీపీకి దెబ్బ



కాకినాడ, : తుని మున్సిపల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక విషయంలో టీడీపీ, వైసీపీ మధ్య రాజుకున్న ఆధిపత్య పోరులో క్రమక్రమంగా వైసీపీ పట్టు తప్పుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా వైసీపీకి చెందిన అయిదుగురు కౌన్సిలర్లు రాజీనామా చేయడంతో వైసీపీ బలం 12 మందికి పడిపోగా టీడీపీ 16 మందితో ఛైర్మన్‌గిరి దక్కించుకోవడానికి సిద్ధ పడుతోంది. దీంతో ముందస్తుగానే తుని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి రాజీనామా చేశారు. మున్సిపాలిటీలో తమకు 18 మంది బలం ఉందని వైసీపీ చెబుతూ రాగా అప్పటికి 15మంది మాత్రమే హాజరు అవుతుండగా అందులో ముగ్గురు మున్సిపల్ సమావేశానికి గైర్హాజరు అయ్యారు. మరో ముగ్గురు టీడీపీ క్యాంప్‌లో చేరారు. దీంతో వైసీపీ బలం 12కు పడిపోయింది. అయితే తన పదవికి రాజీనామా చేసిన ఛైర్‌పర్సన్ సుధారాణి తాను సాధారణ కౌన్సిలర్‌గానే కొనసాగుతానని వెల్లడిరచినట్లు తెలుస్తోంది. తుని మున్సిపల్‌లో 30 మంది కౌన్సిలర్లుకు ప్రస్తుతం 28 మంది వరకు కౌన్సిలర్లు ఉండగా వీరిలో 18 మంది వైసీపీ కౌన్సిలర్లు ఉండగా మిగిలిన 10 మంది టీడీపీ కౌన్సిలర్లు.. ఇదిలా ఉంటే మున్సిపల్ వైస్ ఛైర్మన్ పదవికోసం టీడీపీ, వైసీపీ పోటీ పడుతున్నాయి. దీంతో ఇటీవల పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. ఇప్పటికే మూడు సార్లు వాయిదా పడిన తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాలుగోసారికూడా మళ్లీ వాయిదాపడింది. దీని వెనుక మాజీ మంత్రి దాడిశెట్టి రాజానే కారణమని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. పది మంది వరకు వైసీపీ కౌన్సిలర్లు వైసీపీను వీడి టీడీపీలో చేరారు. వీరిని మాజీ మంత్రి యనమల రామృకృష్ణుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఒక్కొక్కరూ పార్టీని వీడిపోవడంపై రాజీనామా చేయాలని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కౌన్సిలర్లపై ఒత్తిడి తెచ్చారని, అయితే తాము రాజీనామా చేయమని తేల్చిచెప్పి టీడీపీలో చేరినట్లు వారు చెబుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద తుని పురపాలక సంఘం టీడీపీ ఖాతాలో ఖరారు కాబోతున్న పరిస్థితి కనిపిస్తోందితుని పట్టణంలో శాంతి భద్రతలు ఉండేందుకే తాను తన ఛైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఏలూరి సుధారాణి అన్నారు. తన రాజకీయ చరిత్రలో మహిళా ప్రజాప్రతినిధిపై కేసు పెట్టిన ఘనత యనమల కుటుంబానికే చెల్లుతుందన్నారు. కౌన్సిలర్లును మేము నిర్భంధించినట్లు తప్పుడు ఆరోపణలు చేస్తూ తనపైనా, వైసీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజాపై కేసులు పెట్టారన్నారు. వైస్ ఛైర్మన్ ఎలాగూ దౌర్జన్యంతో లాక్కుంటున్నారని, వారికి కావాల్సింది ఇక ఛైర్మన్ పదవి అని, వారికి కావాల్సిన ఎజెండా నెరవేర్చుకునేందుకు అధికారమధంతో తమ కౌన్సిలర్లుపై దాడులకు తెగబడుతున్నారని, అందుకే తానే రాజీనామా చేసినట్లు తెలిపారు.

## అంతా తానై...

విజయవాడ : నారా లోకేష్ తెలుగుదేశం పార్టీలో కీలకంగా మారారు. గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం విజయం సాధించడం వెనక కూడా లోకేష్ కృషి ఉంది. యువగళం పాదయాత్రతో రాష్ట్ర మంతటా పర్యటించడమే కాకుండా యువనేతలను అభ్యర్థులుగా ఎంపిక చేయడంలో కూడా లోకేష్ కీలక పాత్ర పోషించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లోకేష్ ముఖ్యమైన ఐటీ, విద్యాశాఖలను అడిగి మరీ తీసుకున్నారు. విద్యాశాఖ అన్ని శాఖల్లో ముఖ్యమైనది. ఎందుకంటే లక్షలాది మంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిరంతరం సర్కస్ చేయాల్సి ఉంటుంది. అతి కీలకమైన సున్నితమైన శాఖ కావడంతో ఈ శాఖను డీల్ చేయడం అంత ఆషామాషీ కాదు.అంతేకాకుండా బడ్జెట్ లో ఈ శాఖకు ఎక్కువ నిధులు కేటాయించాల్సి వస్తుంది. అనేక పథకాలు ఈ శాఖలతోనే ముడిపడి ఉన్నాయి. ప్రధానంగా తల్లికి వందనం పథకంతో పాటు ఫీజు రీఎంబర్స్ మెంట్, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఉపాధ్యాయుల బదిలీలు.. వేతనాలు సకాలంలో చెల్లించడం, వారి డిమాండ్లను నెరవేర్చడం అంటే సామాన్యమైన విషయం కాదు. ఈ శాఖలో నలిగిన వారు ఎవరైనా సరే మరోశాఖను దేనినైనా సులువుగా డీల్ చేయగలరన్నది ప్రభుత్వంలో ఎవరైనా అంగీకరించే విషయమే. అందుకే ఈ బడ్జెట్ లో తన శాఖకు సంబంధించిన నిధులను కేటాయింపు జరగడంలో లోకేష్ ముందుంటారని అందరూ చెబుతున్నారు. ఇప్పటికే తల్లికి వందనం ఆలస్యం కావడంతో ఇక ఈ బడ్జెట్ లో నిధుల కేటాయింపు జరిగి తీరుతుంది.పార్టీ కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతను కూడా లోకేష్ తన భుజాలపైకి ఎత్తుకున్నారు. చంద్రబాబు అలా వచ్చి ఒకసారి వెళ్లి ప్రసంగించి వెళ్లడమే కానీ, ముఖ్యమైన నేతలతో సమావేశాలు, జిల్లాల్లో నేతల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించడం, నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం వంటి వాటిలో లోకేష్ అన్ని రకాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకుని చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తున్నారని తెలిసింది. ఇందుకోసం లోకేష్ ప్రత్యేకంగా ఒక టీంను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. టీమ్ అన్ని రకాలుగా సర్వేలు చేసిన తర్వాతే వారికి నామినేటెడ్ పోస్టులను కేటాయిస్తున్నారు. అసంతృప్తులు వస్తాయని తెలిసినా పార్టీకి ఉపయోగపడే నిర్ణయాలను తీసుకోవడం లోకేష్ కు సవాల్ గా మారింది. తాజాగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలోనూ లోకేశ్ పాత్రను ఎవరూ కాదనలేరు.






OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036